RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 30-3 - 2024 పేజీలు : 6

Digital Edition

## అభివృద్ధి సంక్షేమం చేసి చూపించాం

**-అధర్మంపై ధర్మ యుద్ధానికి సిద్ధం కండి : నంద్యాల సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి**

కర్నూలు: ఐదేళ్ల తమ పాలనలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించామని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. 'మేమంతా సిద్ధం' పేరుతో ఆయన చెప్పట్టిన బస్సు యాత్ర రెండో రోజు నంద్యాల జిల్లాలో సాగింది. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో గురువారం బస్సు యాత్ర ప్రారంభమైంది. సిరివెళ్ళ మండలం ఎర్రగుంట్లలో గ్రామస్తులతో జగన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామానికి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం యాత్ర నంద్యాలకు చేరుకుంది. నంద్యాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ . ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్ ఇస్తున్నామని, లంచాలు, వివక్ష లేకుండా పాలన అందిస్తున్నామని తెలిపారు. నాడు-నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చామని గుర్తు చేశారు. ఇన్ని చేస్తున్న ఒక్క జగన్‌ను ఎదుర్కునేందుకు ఎన్నో కుట్రలు సాగుతున్నాయ చెప్పారు. కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధం కావాలన్నారు. 175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు సాధించి డబుల్ సెంచరీ సర్కారును ఏర్పాటు చేయాలన్నారు. అధర్మంపై ధర్మ యుద్ధానికి సిద్ధం కావాల్సిన సమయం వచ్చిందన్నారు.





# ప్రకృతి అందాల సోమశిల చూసొద్దామా.. మన తెలంగాణలోనే..











న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

పచ్చని అడవి.. ఆ అడవి మధ్యలో ప్రవహించే కృష్ణానది. ఆ నదిలో కలిసే మరో ఆరు నదులు, ఎత్తైన కొండలు. 'ఔరా!' అనిపించే సాగు భూములు. పచ్చిక బయళ్ల మధ్య గొర్రెలు, పశువులు మేపే రైతు కూలీలు.ఒకేచోట దర్శనమిచ్చే ద్వాదశ జ్యోతిర్లింగాలు. చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయుల కళావైభవాన్ని తెలిపే అపూర్వమైన శిల్ప సంపద.. పర్యాటకులకు ఇంతకంటే ఇంకేం కావాలి!? ఈ వేసవిలో ఈ ప్రకృతి యాత్ర చేయాల్సిందే మరి. మనసు నిండా సంతోషం. కళ్లనిండా పచ్చదనం నింపే... ఇంత అందమైన ప్రాంతం ఎక్కడ అనుకుంటున్నారా..? మన రాష్ట్రంలోనే. నాగ ర కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలంలో ఉంది. సోమశిల. 'సోమ' అంటే దేవుడికి సంబంధించిన పేరు. 'శిల' అంటే రాయి. ఈ పదాల వెనకున్న భావాలతో ఏర్పడింది సోమశిల. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ముంపుకు గురైన నూట పదిహేడు గ్రామాలలో ఇదీ ఒకటి. ఆ ఊళ్లలో దొరికిన విగ్రహాలను ఇక్కడే పునఃప్రతిష్ట చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూరు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది. ఊరి చుట్టూ ఉన్న పచ్చని ప్రాంతం, ప్రాచీనమైన ఆలయాలు పర్యాటకులు కు, భక్తులకు కనులపండుగ చేస్తాయి.

## ద్వాదశ జ్యోతిర్లింగాలు

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా ముంపుకు గురైన గ్రామాల నుంచి 12 జ్యోతిర్లిం గాలను సేకరించారు. వాటన్నింటిని జీర్ణోద్ధరణ. చేసిన లలితా సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్టించారు. అందువల్లే సోమశిలలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ఒకేచోట దర్శనమిస్తాయి. కాకతీయుల కాలంలో వీటిని మొదటిసారిగా ప్రతిష్ఠించినట్లు ఆధారాలున్నాయి. అయితే వాళ్లకు నాలుగు స్వయంభు లింగాలు కనిపిస్తే. వాటికి మరికొన్నిచేర్చి పన్నెండు జ్యోతిర్లింగా లు ఇక్కడ ప్రతిష్ఠించారని చరిత్ర చెప్తోంది. సోమనాథ, రామలింగేశ్వర, భీమశంకర, శృణేశ, త్రయంబకేశ్వర, నాగేశ్వర, విశ్వేశ్వర, ఓంకారేశ్వర, కేదారేశ్వర. మహాకాళేశ్వర మల్లికార్జున, వైద్యనాథేశ్వర జ్యోతిర్లింగాలు ఏడు నదుల కలయికఒకటి కాదు రెండు కాదు సోమశిల దగ్గర ఏకంగా ఏడు నదులు కలుస్తాయి. కూడలి దగ్గర కృష్ణానదిలో తుంగభద్రానది కలుస్తుంది. అందుకే దాన్ని 'కూడలి సంగమేశ్వరం" అని పిలుస్తారు. కృష్ణానదికి రెండు వైపులా పచ్చని దట్టమైన నల్లమల అడవి ప్రకృతి ప్రేమికుల మనసును కట్టిపడేస్తుంది. కృష్ణానది మీద ప్రయాణిస్తూ అడవిని చూడటం మరచిపోలేని అనుభూతినిస్తుంది. తుంగ, భద్ర, కృష్ణ, సంగమవేణి, మలపహరిణి, భీమాహారతి, భవనాశి నదులు ఇక్కడ కలుస్తాయి. అందుకే, దీనిని సప్తనదీ సంగమస్థానం అంటారు. సూర్యుడు ఉదయించేటప్పుడు, ఆ కిరణాలు నదులపై పడి కనువిందు చేస్తాయి. అందుకే పర్యాటకులు ఇక్కడి సూర్యోదయాన్ని చూడడానికి మహబూబ్ నగర్, కర్నూలు నుంచే కాకుండా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా వస్తుంటారు. ఇక్కడున్నాయి. సోమశిలకు వచ్చిన వాళ్లు ఈ లింగాలన్నింటిని ఒకేసారి దర్శించుకోవచ్చు. ఆయా పుణ్యక్షేత్రాలు తిరిగి అన్ని శివలింగాలను చూడలేని వాళు _.. ఇక్కడకు వచ్చి ఒకేసారి అన్నిం టిని దర్శించుకోవచ్చు.

దేవాలయాలుసోమశిలలో మొత్తం పదమూడు దేవాలయాలు ఉన్నాయి. తొమ్మిది గుళ్లు కలిసి ఒకటిగా, నాలుగు గుళ్లు కలిసి ఒకటిగా ఉన్నాయి. ఇవన్నీ చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయులు కాలంలో నిర్మించినవని పురావస్తుశాఖ పరిశోధ నల్లో తేలింది. అయితే, ఇక్కడున్న వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కాకతీయుల శిల్పకళా వైభవానికి నిదర్శనం. ఇక్కడి విగ్రహాలను విజయనగర శిల్ప శైలిలో చెక్కించారు. ఇక్కడే. ఆంజనేయ స్వామి ఆలయం, లలితాదేవి గుడి కూడా ఉన్నాయి. ఈ ఆలయాలకు వెలుపల చెట్టు, పుట్ట, గ్రామదేవతలు, నాగదేవతల విగ్రహా లు ఉన్నాయి. భక్తులు వీటిని పసుపుకుంకాలతో పూజించి మొక్కుతారు. వీటికి దగ్గర్లోనే గంగ మృదేవత ఆలయం కనిపిస్తుంది. పెద్ద గంగమ్మ విగ్రహం దగ్గర భక్తులు దీపాలు వెలిగిస్తారు. తవ్వకాల్లో దొరికిన అనేక శాసనాలు, శిల్పాలు ఇక్కడ పర్యాటకుల సందర్శన కోసం ఏర్పాటు చేశారు.

## బోటు షికారు.. భలే హుషారు

సోమశిల నుంచి కృష్ణానదిని చూస్తే.. మరింత అందంగా అడవి మధ్య పరుగెడుతున్న జలక న్యలా అనిపిస్తుంది. బోటులో షికారు చేస్తూ ఆ నది ఒంపులను, గలగలలను ఆస్వాదించొచ్చు. చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చని బయళ్లని మనస్ఫూర్తిగా ఆస్వాదించొచ్చు. ఇక్కడ నుంచి బోటులో అరవై కిలోమీటర్లు ప్రయాణిస్తే శ్రీశైలం చేరుకోవచ్చు. సుమారు రెండు నుంచి మూడు గంటలపాటు సాగే ఈ ప్రయాణం మరిచిపోలేని అనుభూతిని కలిగిస్తుంది. కృష్ణలో స్నానం చేసేందుకు ఘాట్లు, విహారం చేయడానికి బోట్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. బోట్లోనే నది చుట్టుపక్కలున్న అమరగిరి, సిద్ధేశ్వరం, సం గమేశ్వరం, దుర్గం గుహలు... లాంటి సుందర ప్రదేశాలకూ వెళ్లి రావచ్చు.

## ఎలా వెళ్లాలి?

# రామలింగేశ్వర స్వామి వార్ల వార్షిక (జాతర) బ్రహ్మోత్సవాలు





## - దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ .

**మన సాక్షి గొంతుక మార్చి 29 దేవరకొండ ప్రతినిధి/ సిరందాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ**

చింతపల్లి మండలంలోని తిదేడు(వేంకటం పెంట)గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల వార్షిక (జాతర) బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ . ఆ స్వామీ వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని - పవన్ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషన్ మాజీ జెడ్పీటీసీ హరి నాయక్ , మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ , గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ యాదవ్ , సిరాజ్ ఖాన్ , మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరన్ దాసు కృష్ణయ్య , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , గుణమోని కొండల్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**
**మన సాక్షి గొంతుక :తెలంగాణ బ్యూరో**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలో మెన్ రోడ్ మీద పిల్లర్ నెంబర్ 207 దగ్గర ఫుట్పాత్ పై అక్రమంగా కొందరు వ్యక్తులు వ్యాపారం చేస్తున్నారని వాటిని తొలగించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు ఆన్లైన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రాజేంద్రనగర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ బండి మీద నిర్వహించే కార్మికులకు తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అక్కడకి వెళ్లి మున్సిపల్ కార్మికులు కొబ్బరి బొండాలను ఎన్ఫోస్మెంటు బండిలో వేస్తుంటే ఫుట్ పాత్ పై మీద వ్యాపారం చేస్తే ముగ్గురు వ్యక్తులు వచ్చి మున్సిపల్ కార్మికులపై రాళ్లతో, కట్టెలతో, కొబ్బరి బోండాలను తీసుకొని దాడి చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఇలాంటి దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఏఐటీయూసీ మున్సిపల్ రంగం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలపడం జరిగింది. రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరి దారుణం. కార్మికుల పై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పై అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం కార్మికులపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతుంది అని మండిపడ్డారు. మున్సిపల్ అధికారులు కిందిస్థాయి సిబ్బందికి పనులు చెప్పడం ఒకటే కాదు వారిపై దాడులు జరిగితే అదే విధంగా స్పందించాలని అన్నారు. అధికారులు స్పందించకుంటే మున్సిపల్ కార్మికుల తోటి ఆందోళన ఆందోళన కార్యక్రమ%శీ% డైరీ ఫారం చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.

# రామాయంపేట లో గోటి తలంబ్రాల కార్యక్రమం



**అద్భుతంగా నిర్వహించిన గజ్వేల్ లోని రామకోటి సంస్థ**
**మన సాక్షి గొంతుక : గజ్వేల్ మార్చి 29**

రామాయణంపేట లోని భద్రాచలంలో శ్రీరామనవమి కల్యాణానికి గోటితో ఒలిచి తలంబ్రాలు మాత్రమే వాడుతారు. గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు శుక్రవారంనాడు విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ఆధ్వర్యంలో అశోక్ సింగల్ శిశు మందిర్ లో గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామనామాన్ని స్మరణ చేస్తూ గోటితో ఓడ్లను ఒలిచి రామభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ గారు పాల్గొని మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అభినందనీయమన్నారు. మా ఆహ్వానం మేరకు మా గ్రామానికి వచ్చి మమ్మల్ని గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశ భాగ్యాన్ని కలిగించ్చారని రామకోటి రామరాజును భక్తులందరూ అయోధ్య మందిర జ్ఞాపికను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ గోటి తలంబ్రాలు మొదటిసారిగా మా గ్రామానికి తీసుకొచ్చి మమ్మల్ని కూడా శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలు పంచుకునే మహాభాగ్యాన్ని కల్గించిన రామకోటి రామరాజు భక్తి అపూర్వమని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజన అధ్యక్షులు అంతలక్ష్మి,పుట్ట మల్లేశం, వేలూరు రవేందర్, ముత్యాలు,రమణ,లక్ష్మీ నారాయణ,చంద్రకళ,కవిత తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వం తప్పిదంతో ..

# డంపింగ్ యార్డ్ యమపాశంల మారింది.

### డంపింగ్ యార్డ్ తొలగించి... శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు గ్రామస్తుల విజ్ఞప్తి

**మన సాక్షి గొంతుక షాద్ నగర్:-**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పిదంతో డంపింగ్ యార్డ్ తమ గ్రామానికి యమపాశంల తయారయిందని సోలిపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరసనలు వ్యక్తం చేస్తే తమపై కేసులు నమోదు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారని, టి ఎన్ ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాక జంగయ్య మాదిగ మాట్లాడుతూ....షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు సోలిపూర్ లో డంపింగ్ యార్డ్, డబల్ బెడ్ రూమ్ ఒకే చోట నిర్మించారు. దీంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా మారాయని వాపోయారు. డంపింగ్ యార్డ్ యమపాశంలా మారిందని, ఓవైపు కుక్కల బెడదతో పాడి పశువులు మృత్యువాత చెందుతున్నాయి... మరోవైపు చెత్తాచెదారం దుర్గంధం బారిన పడి దీర్ఘకాలిక వ్యాధులతో పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. గత 12, 13 సంవత్సరాల నుండి నరకయాతనతో సోలిపూర్ గ్రామస్తులు జీవిస్తున్నారు. డంపింగ్ యార్డ్ ఒక్కసారి మంటలు అంటుకుంటే నెలల తరబడి పొగ కమ్మేస్తుంది . దీంతో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని తమ బాధను వెళ్లగక్కుతున్నారు. ఎండ తీవ్రత గణనీయంగా పెరగడంతో చెత్తాచెదారాలు అగ్ని ప్రమాదానికి గురై తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని త్వరితగతిన సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. షాద్ నగర్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే వీర్లా పల్లి శంకర్ ఎన్నికల ప్రచారంలో గెలుపొందిన తర్వాత డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని తమకు డంపింగ్ యార్డు తొలగించి ఉపశమనం కలిగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ





**మన సాక్షి గొంతుక మార్చి 29(చెన్నూరు)**

చెన్నూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయింది అని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెన్నూరు శివారులోని సర్వే నెం 863లో గల పదేళ్ల క్రితం అట్టి స్థలాన్ని జర్నలిస్టుల ఇంటి స్థలాలకై ప్రతిపాధించగా పదేళ్ల నుండి పలువురు జర్నలిస్టులు అట్టి స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి కాపాడుతున్న నేపథ్యంలో కొందరు అక్రమార్కులు కోట్ల రూపాయలు విలువ చేసే అట్టి స్థలంపై కన్నేసి కబ్జా చేసే కుట్ర పన్నారు నేడు అధికార పార్టీకి చెందిన ఓ బడా నాయకుడి అండదండాలతో కొత్త ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా అక్రమార్కుల వద్ద ఎలాంటి పత్రాలు లేనప్పటికీ మిస్సింగ్ సర్వే నెంబరుగా పేర్కొని అట్టి స్థలాన్ని 863/2, 869/41/2 అనే సర్వే నెంబర్లను సృష్టించి అట్టి ప్రభుత్వ స్థలాన్ని అక్రమార్కుల పేరున పట్టా చేసేందుకు గానూ 25లక్షల రూపాయలకు ఒప్పందం కుదిర్చుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వ హయాంలో అక్రమార్కులు అట్టి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎన్ని పన్నాగాలు పన్నినప్పటికీ అట్టి స్థలాన్ని స్థలాన్ని ఆక్రమించడం విఫలం కాగా నేడు అధికార పార్టీ అండదండలతో దాదాపు 90 శాతం పట్టా చేసేందుకు కుట్ర జరిగేలా పలు దస్తావేజులు తగాయారైనట్లు సమాచారం ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేయడంలో సహకరించడం శోచనీయం అధికార పార్టీ నేతలతో పాటు పలువురు పేరు మోసిన పాత్రికేయులు సైతం అక్రమార్కులు ఎర వేసిన మామూళ్లకు అలవాటు పడి తోటి పాత్రికేయులకు అన్యాయం చేస్తున్నారని స్థానికంగా చర్చనీయంశంగా మారింది గత ఎమ్మెల్యే అట్టి స్థలాన్ని అక్రమార్కుల చెర నుండి కాపాడేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించి మామూళ్ళ మత్తులో ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసేందుకు కుట్ర పన్నుతున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వ స్థలాలపై రక్షణ కల్పించడంలో అధికారులు విఫలం**
**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడెంకి చందు**

అధికారం చేతుల్లో ఉందనే అహంకారంతో పలువురు అక్రమార్కులు ప్రభుత్వ స్థలాలపై కన్నేసి కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తుండగా, ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాల్సిన సంబంధిత అధికారులే అక్రమార్కులతో చేస్తులు కలిపి మామూళ్ళ మత్తులో ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసేందుకు కుట్ర పన్నుతున్నారు కొత్తగా వచ్చిన ధరణి మార్పుల చట్టంలో భాగంగా పదేళ్ల క్రితం జర్నలిస్టుల ఇంటి స్థలాలకై ప్రతిపాధించిన ప్రభుత్వ స్థలాన్నే అన్యక్రాంతం చేసేందుకు సంబంధిత అధికారులు కుట్ర పన్నారు పదేళ్లుగా అక్రమార్కుల చెర నుండి కాపాడుతూ వస్తున్న జర్నలిస్టులకే మోసం చేసేందును సంబంధిత అధికారులు పూనుకోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించడమే కాక అక్రమార్కుల చెర నుండి ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం కాకుండా చూసి అట్టి స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతాం.

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం**
**- మల్లిఖార్జున్, తహసీల్దార్ చెన్నూరు**

జర్నలిస్టులకై ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలానికి సంబంధించి పలు దస్తావేజులు తయారు చేసినట్లు నా దృష్టికి రాలేదు ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించడం మా బాధ్యత అలా కాకుండా ప్రభుత్వ స్థలాలను అన్యక్రాంతం చేసే కుట్ర పన్నితే ఎంతవరైనా ఉపేక్షించం జర్నలిస్టులకు ప్రతిపాదించిన స్థలం కబ్జా విషయంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం.

# భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం

మన సాక్షి గొంతుక మార్చి 29 దేవరకొండ ప్రతినిధి:
సి రం దాసు వెంకటేశ్వర్లు జిల్లా నల్గొండ

భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విచ్చేసి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం చేసిన మంచి పనులు సంక్షేమ పథకాలు ఈ ఎన్నికలలో బిజెపి విజయానికి నాంది అని దేశంలో ఈసారి 400 సీట్లు భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని అందులో మన నల్లగొండ పార్లమెంటు కూడా ఉండడం కోసం మనందరం కలసికట్టుగా నల్లగొండ పార్లమెంటుపై కాషాయం జెండా ఎగరవేయడం కోసం పనిచేద్దామని గతంలో నల్లగొండ పార్లమెంటు నుండి ప్రాతినిధ్యం వహించిన ఏ పార్లమెంటు సభ్యుడు కూడా నల్లగొండ వెనుకబాటు తనం గురించి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి కరువు కాటకాల గురించి పార్లమెంట్ స్థాయిలో పెద్దల దృష్టికి తీసుకుపోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈసారి బిజెపి అభ్యర్థిని అయిన నన్ను గెలిపిస్తే తప్పకుండా నల్లగొండ పార్లమెంటు ప్రతిష్టతను ఢిల్లీలో వినిపిస్తానని మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిని చేయడంలో నల్లగొండ పార్లమెంటు ప్రాతినిధ్యం కూడా అవసరమని 550 సంవత్సరాల అయోధ్య రామ మందిరం సాకారం చేసిన నరేంద్ర మోడీ ఓటు ద్వారా ఒక గొప్ప బహుమతిని ఇవ్వాలని నల్లగొండ పార్లమెంటు ప్రజలకు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు విన్నవించుకుంటున్నాను నల్లగొండ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే నల్లగొండ పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా తేవలసినటువంటి అన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి నల్లగొండలో 5అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్కు ఓటు వేస్తే మన ఓటు అక్కరకు రాకుండా పోతుందని దేశంలో మొత్తం కలిపినా కూడా 42 50 సీట్లు గెలిచే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీ లేదని టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా రాష్ట్రంలో



ఉనికిని కోల్పోయిందని టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కావున కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపి పార్టీకి కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించడంలో మీరందరూ కూడా భాగస్వాములు కావాలని దేవరకొండ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నాను. దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ కూడా కాషాయం జెండా కోసం కమలం పువ్వు జండా కోసం నరేంద్ర మోడీ ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేసే మన నల్లగొండ పార్లమెంటును కూడా రేపు జరిగే ఎన్నికల్లో నరేంద్ర మోడీ ఒక బహుమతిగా ఇచ్చే విధంగా మన నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకునే విధంగా పాటుపడాలని వినంబపూర్వకంగా కోరుతున్నాను ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఏ టి కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నరసింహారావు మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సాంబశివుడు మండల అధ్యక్షులు చివర్ల రమేష్ ,సాంబశివుడు జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, వట్టెపు గోవర్ధన్, తదితర బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం







మన సాక్షి గొంతుక: చేవెళ్ల

చేవెళ్ల పార్లమెంట్ ప్రాంత పరిధిలోని మహేశ్వరం ఇంఛార్జి కేఎల్ఆర్ సారథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్ల నర్సింహ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, బడ%శీ%గ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, మాజీ జెడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, ఎంపీపీ సునీతా అద్యనాయక్, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజు కలసి పాల్గొనడం జరిగింది..

## హిమాయత్ నగర్ లో చలవేంద్ర కేంద్రాన్ని ప్రారంభించిన చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ .




మన సాక్షి గొంతుక /చేవెళ్ల ప్రతినిధి, మహేష్ గౌడ్

మొయినాబాద్ మండల పరిధిలో ఉన్న హిమాయత్ నగర్ చౌరస్తా దగ్గర కట్టమీద నరసింహ,సత్తమ్మ గార్ల జ్ఞాపకార్థంగా.. కట్టమీద ప్రకాష్,శీను గార్లు ఏర్పాటు చేసినటువంటి చల్లవేంద్రా కేంద్రాన్ని.. చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి చిలుకూరు మాజీ సర్పంచ్ వీరభద్ర స్వామి పి ఏ సి చైర్మన్ దేవర వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు,గ్రామ పరిసర కాంగ్రెస్ పార్టీ నాయకులు భారి సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక..



మన సాక్షి గొంతుక/మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నికలలో గెలుపొందినటువంటి ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, కుత్బుల్లాపూర్ గ్రామం, సిపిఆర్ కాలనీలో గల కె.యం.ప్రతాప్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కెపి విశాల్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతనంగా ఎన్నికైన ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం వారిని అభినందించి వారిని శాలువాతో సత్కరించారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నాడు, వారి అభివృద్ధికి సహకరిస్తానన్నాడు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నాయి బ్రాహ్మణ నూతన కమిటీ అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వి ఎస్ ఆర్ వెంకటేష్ నాయి, చైర్మన్ జే రవీందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ యు వేణుగోపాల్ కోశాధికారి హరికృష్ణ బాలేశ్వర్ ఉపాధ్యక్షులు నారాయణ గౌరవ అధ్యక్షులు కోటి నరసింహ సంయుక్త కార్యదర్శి నరేష్ శీను కుమార్,యూత్ అధ్యక్షులు రమేష్,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింటూ రమేష్, సలహాదారులు కాశన్న, కనకయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి శివా తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న నాయకులు




మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మాజీ కోఆప్షన్ మెంబర్ మక్దూం నగర్ సయ్యద్ రషీద్ బెగ్ ఇఫ్తార్ ప్రోగ్రాం లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్ ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, కృష్ణ గౌడ్, రషీద్, నవాబ్ ,చందర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మర్కుక్ మండల బీజేపీ నూతన కమిటీ నియామకం



## నియామక పత్రాలు అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి




మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 29

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ పార్టీ మండల నూతన కమిటీని నియమించారు. అదేవిధంగా కమిటీలోని ప్రధాన కార్యదర్శి లకు ఉపాధ్యక్షులకి కోశాధికారికి కార్యదర్శులకు వివిధ మోర్చాల అధ్యక్షులకు సోషల్ మీడియా కన్వీనర్ లకు నియామక పత్రాలు అందజేసిన రామిరెడ్డి, అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అందరూ కూడా నియమ నిబంధనలతో పని చేస్తూ ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అత్యధిక మెజారిటీ మర్కుక్ మండలం నుండి రావడానికి కృషి చేయాలని అన్నారు.బీజేపీ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందని

ముచ్చటగా మూడోసారి కేంద్రం లో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన గడపగడపకు మోడీ చేసిన అభివృద్ధిని తెలియపరచాలని కోరారు. రానున్న రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ బలోపేతంతో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల్ బిజెపి మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి,ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్,ఆర్ కొమురయ్య,మాజీ అధ్యక్షుడు రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శులు రాజేందర్ సింగ్,తిరుపతి రెడ్డి, కోశాధికారి పాలె మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మోర్చ కిషోర్ రెడ్డి,వివిధ మండల మోర్చా అధ్యక్షులు, భూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం







## సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్

మన సాక్షి గొంతుక : మర్కుక్ మార్చి 29

యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సామాజిక కార్యకర్త బాలకృష్ణ గౌడ్ అన్నారు.శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన తాండ బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ చేయాలని యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యోగ నాటి తరం వారు యోగా చేసి ఆరోగ్యంగా ఉంటూ 100 సంవత్సరాలకు పైగా బతికేవారని నేడు కొంత మంది యాంత్రిక జీవితంలో 60 పదులు దాటకుండానే అస్తమిస్తున్నారని,నిత్య జీవితంలో యోగ అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు, సర్వరోగ నివారిణి యోగ అని అన్నారు.



# చెన్నూర్ ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్..

మన సాక్షి గొంతుక మార్చి 29/చెన్నూర్

చెన్నూర్ లోని పెద్ద మసీద్ వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారు మరియు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీ కృష్ణ గారు ఎండ్ ఫెయిజ్ తదితరులు పాలుగోన్నారు.



# ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం...

మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం
%బాచుపల్లి కౌసల్య కాలనీ, శ్రీరాముల కుంట పార్క్ లో మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీ ఈటల రాజేందర్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



# షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద..

మన సాక్షి గొంతుక/కుత్బుల్లాపూర్/
బ్యూరో చీఫ్ పెల్లిమెల్లి సురేష్..

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 127 డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు శంకరయ్య తమ్ముడు షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద వారితోపాటు 125 డివిజన్ గాజులరామారం గౌరవ కార్పొరేటర్ రావుల శేషగిరి తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.